




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 14 అక్టోబర్ 2025 పేజీలు 05


### భూ సమస్యల పరిష్కారంపై

## ప్రత్యేక దృష్టి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ. లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని



జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండలాధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ( మిగితా...2లో )

### దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో

## హెూమియోపతి వైద్యం ఉత్తమం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం మెరుగైనదని



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెూమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ( మిగితా...2లో )

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.



ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా



చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

**- డబ్బు పై అత్యాశతో ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమయంలో లోను వస్తుందని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్న ప్రజలు - ఎలాంటి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి - ఈవారం జిల్లాలో 11 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలలో బాధితులు వెంటనే గ్రహించి ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకుల నందు ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో ప్రజలను మోసం చేసి డబ్బులను అడిగి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నీడలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో



తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు ఆన్లైన్ నందు వాట్సప్ నందు ఫేక్ అప్లికేషన్లు ఉంటాయి వాటి పట్ల అప్రమత్తతో ఉండాలని వాటిని డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు.

### 42% బీసీ రిజర్వేషన్లపై ఎన్నికలు నిర్వహించాలని బిసి నాయకుల ధర్నా

**జన్నారం, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కులగణన చేపట్టి అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదం కోసం గవర్నర్ కు పంపించడం జరిగిందని, చివరికి జీవో నెంబర్ 9 ని విడుదల చేశారని, దీంతో హైకోర్టులో కేసు వేయడంతో స్టే విధించారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 42% బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని, లేకపోతే బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామన్నారు. బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీ నారాయణ, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, బీసీ సంఘం నాయకులు సంద గోపాల్, మామిడి విజయ్, రాగుల శంకర్, ఐలవేని రవి, కోడిజుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, ఒడిపెల్లి రామన్న, ఓడి పెల్లి రాజేష్, ఆంద్ర పురుషోత్తం, గుడ్ల రాజన్న, బాలసాని శ్రీనివాస్ గౌడ్, దాసరి శ్రీనివాస్, ఈర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని,





సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ %ఒ% ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. సి పి ఆర్ ప్రాముఖ్యత, సి పి ఆర్ చేయడం పై వైద్యాధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు. సిపిఆర్ రక్తప్రసరణ పునరుద్ధరించడం జరుగుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సిపిఆర్ చేయడం తెలుసుకోవాలని, సమయంలో బాధితులను కాపాడవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలో 432 మార్కులు సాధించి నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. సీటు సాధించిన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సఫురా ఫాతిమాను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మీ రెడ్డి రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డా. రాజేందర్ లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సఫురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్య అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, విజిలెన్స్ అధికారులు తాహెరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు తమ గ్రామము ఏజెన్సీ పరిధిలో ఉన్నందున గిరిజనేతర గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన మేడి తిరుపతి గౌడ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం దేవులవాడ గ్రామస్తులు తమ గ్రామం నుండి వెళుతున్న జాతీయ రహదారిపై యు టర్న్ అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పుంజుమెర గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన దేవాగడె మయూరి తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, దివ్యాంగురాలు అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం రాసి మెట్ట పంచాయతీ పరిధిలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగల కొలాం వాసులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లింగాపూర్ మండలం పిక్లాతండాకు చెందిన రాథోడ్ రవీందర్ తాను తన పొలంలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు ధ్వంసం చేసినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం నాయకపు కూడా గ్రామానికి చెందిన మార్నేని లక్ష్మి తన పట్టా భూమిలో ఇతరులు అక్రమంగా ఫెన్సింగ్ వేస్తున్నందున తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు తమకు దొరికే కొద్ది పాటి సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడా స్ఫూర్తి ని చాటాలని బెల్లంపల్లి ఏరియా ఫైనాన్స్ మేనేజర్ మామిడి ం´ వి క´ ు వ ూ ం అన్నారు. (డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో నియర్ బై వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు ప్రతి దినం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, (డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ) గౌరవ కార్యదర్శి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్వైసర్ అశోక్, స్పోర్ట్స్ కోఅర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

**కాసిపేట, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని యాపలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ప్రదీప్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉనికిని కాపాడుకోవడానికి బాకీ కార్డులు అని ఊరురా తిరుగుతున్నారని తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని, ఒక్క డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డు ఇవ్వలేదని తెలిపారు. చాలా హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ప్రజలు గుర్తించి ఎన్నికలలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని తెలిపారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయిందని, ఇంకా మూడు సంవత్సరాలు కాలం మిగిలిందని, ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ మాయమాటలు నమ్మవద్దు అని తెలిపారు. కార్యక్రమంలో రౌతు సత్తయ్య, గోలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## షీ టీం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల లో మహిళాల భద్రతపై అవగాహన

**పెంచికల్పేట్,సూర్య మేజర్ న్యూస్ :** పెంచికల్పేట్ మండలంలోని సోమవారం కొమురం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాల పెంచికల్పేట్ మండల్ కాగజ్నగర్ సబ్ డివిజన్ విద్యాలయ లో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ విద్యార్థినులకు భద్రతా చట్టాలు,ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురి అయినట్లయితే వెంటనే కాగజనగర్ షీ టీమ్ 8712670565 నెంబర్స్ కి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. యాదగిరి మరియు ఉపాధ్యాయులు గంగాభవాని లక్ష్మీ భాగ్యశ్రీ నాగరాణి ఉజ్వల షీలా,షీటీం సభ్యులురమాదేవి శ్రీనివాస్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 121 దరఖాస్తులు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్:**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుదారుని అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట వ్యవధిలో , త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ముఖ్యంగా , సోషల్ వెల్ఫేర్, హౌసింగ్, రెవెన్యూ, వ్యవసాయం, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీసి తక్షణమే పరిష్కరించాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్ వంశీ కృష్ణ రెడ్డి, ఆర్డిఒ స్రవంతి, రెవెన్యు విభాగం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
మంగళవారం 14 అక్టోబర్ 2025

# మహిళల భద్రతపై అవగాహన

**కాగజ్నగర్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాల పెంచికల్పేట్ మండల్ కాగజ్నగర్ సబ్ డివిజన్ విద్యాలయం లో షీ టీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ




సందర్భంగా షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ.... విద్యార్థినులకు భద్రతా చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురి అయినట్లయితే వెంటనే కాగజనగర్ షీ టీమ్ 8712670565 నెంబర్స్ కి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. యాదగిరి ఉపాధ్యాయులు గంగాభవాని లక్ష్మీ భాగ్యశ్రీ, నాగరాణి ,ఉజ్వల, షీలా, షీ టీం సభ్యులు బి. రమాదేవి, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రోగాలకు నిలయాలు గా మారిన ఓపెన్ ప్లాట్లు

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 13 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఓపెన్ ప్లాట్లు రోగాలకు నిలయాలుగా మారినవి. ఈ ప్లాట్ లలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో, ఈ నీటి పైన దోమలు వృద్ధి చెందుతున్నవి. తద్వారా ఓపెన్ ప్లాట్లు గల ప్రాంతాలలో గల ప్రజలకు దోమల ద్వారా వ్యాధులు సంక్రమిస్తున్నవి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఓపెన్ ప్లాట్లు శుభ్రంగా ఉండేటట్లు ప్లాట్ల ఓనర్లపై ఒత్తిడి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా గుండా మల్లేష్ గారి 5 వ వర్ధంతి వేడుకలు

### తన జీవితకాలం ప్రజా సమస్యల కై పోరాడిన మహానేత గుండా మల్లేష్

### సిపిఐ జిల్లా కార్యదర్శి బీ రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**
సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ 5 వ వర్ధంతి నీ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణపూర్ పట్టణంలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన




జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిసింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి కార్మికుల హక్కులకోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారు గుండా మల్లేష్ .పీపుల్స్ వార్ - మావోయిస్ట్ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తే బూటకపు ఎన్కౌంటర్ లకు వ్యతిరేకంగా పోరాడారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రం ను ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ లో పేదప్రజల సమస్యలపై నిలదీసే వారు. నిజాయితీకి మారు పేరు గుండా మల్లేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, సిపిఐ నాయకులు, మద్దెల శంకర్, బోయపోతుల కొమురయ్య, తోకల రాజన్న, కుర్మ రమేష్, గొడిసెల గురువయ్య పొలవేన చందర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ పోచంపాడు పాఠశాలను సందర్శించిన డీఈవో

### తొలిమెట్టు సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి

**నిర్మల్ అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.**
నిర్మల్ మండలంలోని న్యూ పోచంపాడ్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి (డీఈవో) సోమవారం సందర్శించారు. ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వివరాలను తనిఖీ చేశారు. విద్యార్థుల్లోని 'తొలిమెట్టు' సామర్థ్యాలను డీఈవో స్వయంగా పరిశీలించారు. విద్యార్థులచే నల్ల బల్లపై రాయించి చూశారు. బోధన మెరుగుదల కోసం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.



# సమాచార హక్కు చట్టంపై అవగాహన

**శ్రీరాంపూర్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**
శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు అందరూ నీతి నిజాయితీగా ఉంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమ విధులను నిర్వర్తించాలని, సంస్థలో పారదర్శకత - బాధ్యత వంటివి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005 సంవత్సరంలో అక్టోబర్ 12న దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకువచ్చిందని, సమాచార హక్కు చట్టం అంటే ప్రజలు ఎవరైనా ప్రభుత్వ సంస్థల నుండి వారికి కావలసిన సమాచారాన్ని పొందడం ఒకవేళ సమాచారం అందించకపోతే వారికి జరిమానా విధించే అవకాశం అలాగే శాఖపరమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, ఏజిఎం ఫైనాన్స్ బీభత్సా, ఆర్కే 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజిఎం ఏరియా స్టోర్ మల్లయ్య, ఏరియా సర్వే అధికారి నర్సింగరావు, ఆర్కె 7 మేనేజర్ తిరుపతి, ఎస్ఆర్పి 3 గని మేనేజర్ వెంకట్రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎస్టేట్స్ అధికారి మహేష్, సీనియర్ పిఓ లు పి. కాంతారావు, మురళి, జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని

# నిరసిస్తూ రహదారుల దిగ్బంధం

**-బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల వైఖరిని ఎండగడుతూ ఆందోళన**
**-42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై రోడ్డెక్కి ఉద్యమం**
**-ఈ నెల 18న రాష్ట్ర బంద్ ను విజయవంతం చెయ్యండి**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం**

**మందమర్రి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో 57.6 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పుట్టేలా ఉద్యమం ఉధృతం చేశారు. ఈ మేరకు బిసి రిజర్వేషన్ వ్యతిరేకుల వైఖరిని ఎండగడుతూ పట్టణంలోని ప్రధాన కోల్ బెల్ట్



రహదారిని దిగ్బంధించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని సింగరేణి పాఠశాల ముందర గల ప్రధాన కోల్ బెల్ట్ రహదారిపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నినదిస్తూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ లు మాట్లాడుతూ చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడం బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందని, ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూన్నారని, పిడికెడు శాతం లేని వ్యతిరేకులు రిజర్వేషన్ ను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే ప్రతిసారి ఎందుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకుని, బీసీల హక్కుల కోసం పోరాడుతున్న



వారికి చిత్తశుద్ధితో మద్దతు ఇవ్వాలని వారు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాధ్యతను తీసుకోకపోవడం బీసీలపై ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా చేపట్టిన ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు మద్దతు తెలపాలని వారు కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం మరింత బలంగా ఉద్యమించే లక్ష్యంతో ఈ నెల 18వ తారీఖున తలపెట్టిన బంద్ లో పార్టీలు, సంఘాలకు అతీతంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, మడ్డి వేణుగోపాల్ గౌడ్, మహారాజుల సంపత్, ఎండి కలీం, ఎం శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు, యూత్ నాయకులు అరకటి రవీందర్, ముష్కే అఖిల్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు, ఎండి వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా స్టేట్ మెంటర్ అవార్డు అందుకున్న

### - గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్

సోన్, అక్టోబర్ 13 సూర్య మేజర్ న్యూస్: ఆదివారం హైదరాబాద్ లోని పంజాగుట్ట ఆడిటోరియం లో నిర్వహించిన ట్రస్మా స్టేట్ మెంటర్స్ అవార్డ్ - 2025-26 ను నిర్మల్ లో గల వశిష్ఠ హై స్కూల్ చైర్మన్, ట్రస్మా నిర్మల్ జిల్లా



అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. ఈ అవార్డును రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికల పురుషోత్తం చేతుల మీదుగా గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి , గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర ట్రస్మా సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ను పలువురు నిర్మల్ ట్రస్మ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

### ఉపాధ్యాయులు సృజనత్మాకత తో

## కూడిన బోధన చేయాలి

### - ఏం ఈ ఓ శైలజ

**లక్షెట్టిపేట, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :**
ఉపాధ్యాయులు మారుతున్న సృజనత్మాకత తో కూడిన బోధన చేయాలని మండల విద్యాధికారి శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల / కళాశాల లో జన్నారం,దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా




పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన బోధన పద్ధతులను అవలంభించాలని బోధన పద్ధతులు విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉండే విధముగా ఉండాలని, ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్ లో బోధన ప్రమాణాలు ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లీటరసీ గురించి మూడు రోజులు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్నా మార్పులకనుగుణంగా తమను తాము మలచుకోవాలని హితబోధ చేశారు. గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి, ఎస్ ఆర్పీ లు రాజన్న, అంజన్న, ఆర్పీ లు ఏం శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కార్మిక సమస్యలు మరచిన

# అధికార గుర్తింపు సంఘాలుబీ సిఐటియు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్**

గెలిచి రెండు సంవత్సరాల కాలపరిమితి దగ్గరవుతున్న కార్మిక సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గెలిచిన గుర్తింపు ప్రాథమిక సంఘాలపై అసంతృప్తితో కార్మికులు ఉన్నారని సిఐటియు నాయకులు అన్నారు. మందమర్రి ఏరియాలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ.. ఇటీవల చైర్మన్ తో జరిగిన సమావేశాన్ని లో సొంతింటి కల, పెరిక్స్ మీద ఐటి మాఫీ, మారు పేర్లు, దసరా సెలవు మార్పు వంటి అంశాలు పరిష్కారం అవుతాయనుకున్న కార్మికులు సమావేశాన్నీ బహిష్కరించడం వలన



మరింత అసంతృప్తికి గురి చేశారన్నారు. కార్మిక సమస్యలు యాజమాన్యం పరిష్కరించక పోతే మిగిలిన కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలు చేస్తామని చెప్పి మళ్ళీ సింగరేణి అధికారులను కలుస్తూ సానుకూలత వ్యక్తం చేశారంటూ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేసే ప్రయత్నాలు మానుకోవాలి అన్నారు. ఆసుపత్రి నిర్వహణ విధానాల వల్ల సిబ్బందికి ఇబ్బంది కలుగుతుందని ఇటు రిఫరల్ పేషెంట్లకు నష్టం జరుగుతున్నదని, మరోవైపు మెడికల్ బోర్డు ఆపడం వల్ల చాలామంది కార్మికులు ఎదురుచూస్తున్నారని, ఇంటర్వ్యూలు జరిగి మెడికల్ ఫిట్ అయిన వారికి అపాయింట్మెంట్ లెటర్లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని, విజిలెన్స్ పెండింగ్ కేసులు మరియు రివ్యూల పేరుతో ఫిట్ ఇవ్వకుండా, ఇన్వాల్యుయేషన్ చేయకుండా తిప్పుకోవడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టం కలుగుతున్న గెలిచిన సంఘాలు పట్టించుకోక పోవడం సరైనది కాదని, యాక్టింగ్ చేస్తున్న డిసిగ్నేషన్లను అలాగే కొనసాగిస్తూ వారికి ప్రమోషన్లను ఇవ్వకపోవడం వలన కొన్ని డిసిగ్నేషన్లు అలాగే మిగిలిపోతున్నాయని, కార్మిక సంఘాల పట్ల, యాజమాన్య తీరు పట్ల కార్మికులు అసంతృప్తి మరింత పెరిగితే పారిశ్రామిక సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున యాజమాన్యం వెంటనే పై సమస్యలను పరిష్కరించాలన్నారు. దీనితో పాటే గతంలో మాదిరి దీపావళికి కిలో స్వీటును బహుమతిగా ఇవ్వాలని వెంటనే దీపావళి బోనస్ చెల్లించే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఇప్పటికే ఏరియాలో సిఐటియు ను బలోపేతం చేస్తున్నారని త్వరలో అన్ని గనులపై మరింత మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని త్వరలో వేసే కొత్త పిట్ కమిటీలలో యువతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఉంటాయన్నారు. యువత పెద్ద ఎత్తున యూనియన్ లో చేరుతున్నారని వారిని మరింత చైతన్యవంతం చేసుకునేలా క్లాసులు నవంబర్లో నిర్వహిస్తామని, రక్షణ కమిటీలు సరైన విధంగా పనిచేయందున గనులలో దిగి యాజమాన్యం చేపడుతున్న రక్షణ విషయాలు, కార్మిక సమస్యలను తెలుసుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. సభ్యత్వం ఆధారంగానే కార్మిక సంఘాలకు యాజమాన్యం, ప్రభుత్వం గుర్తించే అవకాశం ఉన్నందున కార్మిక సంఘాలకు సభ్యత్వం ఇచ్చి బలోపేతం చేసుకోవాలని మరియు స్వచ్ఛందంగా యూనియన్ లో చేరి కార్మిక చట్టాల పట్ల అవగాహన పెంచుకొని నిజాయితీగా కార్మిక సమస్యలు పరిష్కరించుకునే విధంగా నాయకులుగా తీర్చిదిద్దడానికి సిఐటియుగా ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రటరీ పసునూటి.శ్రీకాంత్, సివిల్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, కె కె – 5 ఆర్గనైజర్ బద్రి.ఆదర్శ్, కాసిపేట 1 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ నాగవల్లి శ్రీధర్, కాసిపేట 2 ఫిట్ సెక్రటరీ బుద్ధ సురేష్, శాంతిఖని ఇంచార్జ్ జడల ప్రవీణ్ లతో పాటు వారి పిట్ కమిటీ సభ్యులు దాదాపు 40 మంది వరకు పాల్గొనడం జరిగింది.

# కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమే

## డైరెక్టర్ (పి-పి) కె వెంకటేశ్వర్లు

**మందమర్రి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.**

కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, ప్రతీ విజయాన్ని ఉద్యోగులు, కార్మికులు అందరూ ప్రేరణగా తీసుకోవాలని డైరెక్టర్ (ప్లానింగ్- ప్రాజెక్ట్స్) కె వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణతో కలిసి ఏరియాలోని కేకే ఉపరితల గనిని డైరెక్టర్ (పి–పి) కె. వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని, అనంతరం పీవోబీ ప్లాంట్, వ్యూ పాయింట్‌ను సందర్శించి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం కేకేఓసీపీకి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (గ్రూప్1) పోస్టుకు ఎంపికైన సందర్భంగా డైరెక్టర్ ఆయనను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకట వంశిధర్, మేనేజర్ కె రామరాజు పాల్గొన్నారు.



# సీఎం పిఎఫ్ పై సమీక్షా సమావేశం

## భవిష్యనిధి, పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ పత్రాలను అందజేసిన సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్

**మందమర్రి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.**

సీఎంపిఎఫ్ పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భవిష్య నిధి (సీ.ఎం.పి.ఎ.ఫ్), నూతన పెన్షన్ స్కీం కు సంబంధించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ రివైజ్డ్ (పి.పి.ఓ) పత్రాలను సీ.ఎం పి.ఎఫ్ రీజినల్ కమిషనర్–1 హరి పచౌరి సింగరేణి అధికారులకు అందజేశారు. సోమవారం ఏరియా జనరల్




మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీ.ఎం పి.ఎఫ్ రీజినల్ కమిషనర్–1 హరి పచౌరి, మందమర్రి ఏరియా యూనియన్ నాయకులు, అధికారులతో కొత్త పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్, సీ.ఎం.పి.ఎ.ఫ్ (భవిష్య నిధి) తదితర అంశాల గురించి చర్చించారు. అనంతరం సీ.ఎం పీ.ఎఫ్ అధికారులు రివైజ్డ్ పి.పి.ఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ కమిషనర్ హరి పచౌరి ని ఏఐటీయూసీ నాయకులు గణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, కే గోవర్ధన్ రీజినల్ కమిషనర్%–%2, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్ కూతురు

# ఉన్నత న్యాయవిద్య ఎల్.ఎల్.ఎం కు ఎంపిక

**తానూరు,అక్టోబర్ 13,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా తానూరు మండలంలోని ఝరి బి గ్రామానికి చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ కూతురు తమ్మల మాధవరావు కూతురు తమ్మలా అఖిల భారతీయ మాధవరావు ఉన్నత న్యాయవిద్య ఎల్ ఎల్ ఎం కోర్సుకు ఎంపిక



అయింది. సాధారణ నేపథ్యం నుండి వచ్చిన అఖిలభారతి ఎల్ ఎల్ ఎం సీటు సాధించడం పట్ల గ్రామస్తులతోపాటు నాయక్ పోడ్ సంఘం సమాజంతో పాటు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభవార్తను ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసు నుండి తెలంగాణ రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడ్ సంఘం అధ్యక్షులు సట్ల అశోక్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జనగామ భీముడు కొమ్ము రవి పిట్ల రాజేష్ లు ఫోన్ ద్వారా గ్రామస్తులకు తెలియజేశారు. అఖిలభారతిని అభినందించారు. ఉన్నత విద్యకు ఎంపికైన ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## మీ సేవ నిర్వాహకులపై చర్యలు

# చేపట్టాలని కలెక్టర్ కు వినతి

**మందమర్రి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలోని మీ (ఈ) సేవా కేంద్రంలో పౌర సేవల నిమిత్తం దరఖాస్తులు పెట్టేందుకు వచ్చే ప్రజలను మీ సేవా కేంద్రం నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని పట్టణ అఖిలపక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు జిల్లాలోని



నస్పూర్ లోని సమీకృత కార్యాలయాల సముదాయ భవన్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు, జిల్లా ఆర్డిఓ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సేవల నిమిత్తం మీసేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులు, యువకులు, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వక పోగా, వారిని బెదిరిస్తూ, సమయపాలన పాటించకుండా మీసేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్ధన్ లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సానుకూలంగా స్పందించి, విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, సతీష్, కత్తి రమేష్, సోత్కు ఉదయ్, సీపెల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల దొంగ గద్దే దిగాలి !

# సీరిచేల్మ గ్రామం లో ఓట్ చోరి సంతకాల సేకరణ !

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండలంలోని సీరిచేల్మ గ్రామం లో సోమవారం న ఓట్ చోరి సంతకాల సేకరణ కాంగ్రెస్ నాయకులు చేపట్టారు.. సీరిచేల్మ గ్రామంలోని



ఇంటింటికి వెళ్లి, ప్రజల బిజేపి ప్రభుత్వం ఓటు దోంగలించి గద్దే పై కూర్చొన్నదని వివరిస్తూ, సంతకాలు సేకరణ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్ , మార్కెట్ కమిటీ డైరేక్టర్ బైరి లచ్చాన్న ,, మాజీ సర్పంచ్ కుర్మ శీవన్న, ఎస్సి సెల్ ప్రధన కార్యదర్శి బద్దుల జైపాల్, ఐ ఎన్ టి యు సి ప్రదాన కార్యదర్శి మల్లయ్య, గ్రామ అధ్యక్షులు బైరి జగదిష్, యుత్ ప్రెసిడెంట్ యండీ ఎక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు దారి దోపిడీ దొంగల అరెస్ట్, రిమాండ్

## - డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**మావల, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల ఏడవ తారీఖున సాయంత్రం సమయంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు వికాస్ మోజే స్థానిక వ్యాపారి వద్ద గుమస్తాగా పని చేస్తూ ఇచ్చోడ పట్టణానికి వెళ్లి అక్కడ డబ్బులను తీసుకొని అదిలాబాద్ కి తిరిగి వస్తుండగా ముగ్గురు నిందితులు ఆదిలాబాద్ శివారులో గల దేవాపూర్ చెక్ పోస్ట్ దాటిన వెంటనే అతనిని పట్టుకొని దాడి చేసి అతని వద్ద ఉన్నటువంటి



దాదాపు 4,15,000 రూపాయలను తీసుకొని పారిపోయే క్రమంలో, బాధితుడు వెంటనే గ్రహించి వారిని ఎలాగైనా పట్టుకోవాలని ఉద్దేశంతో పారిపోతున్న నిందితులను ప్రాణాలకు తెగించి అత్యంత వేగంతో వాహనాన్ని నడిపి వారి వాహనం మరియు ముఖచిత్రాలు కనబడేలా వీడియోను చిత్రీకరించడం జరిగింది. నిందితులు ముగ్గురు 1) జాదవ్ అంకుష్ 2) ముండే సచ్చిదానంద్ 3) కేంద్ర శంకర్ (ప్రధాన నిందితుడు) ముగ్గురులో ఇద్దరిని 9వ తారీఖున మరియు ప్రధాన నిందితుడిని 11 వ తారీఖున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులు పారిపోయే క్రమంలో బాధితున్ని తన్నే ప్రయత్నం చేసి ప్రమాదానికి గురి చేసే ప్రయత్నం చేయడం జరిగింది బాధితుడు ఎలాగైనా వారిని పట్టుకోవాలని ఆలోచనతో వారిని వెంబడించగా జాతీయ రహదారి నుండి కిందికి బట్టి సావర్గం గ్రామం సైడు వెళ్తూ వాహనాన్ని విడిచిపెట్టి కంచెను దూకి పంట పొలాలలోకి వెళ్లి పారిపోవడం జరిగింది. ఈ ఘటనపై డయల్ 100 ద్వారా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆదిలాబాద్ డిఎస్పి మరియు మావల సీఐ కేసును దర్యాప్తు ప్రారంభించి, జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల్లో పూర్తి చేసి నిందితులను పట్టుకోవడం జరిగింది. వారిని పట్టుకొని వారి వద్ద నుండి 45000 నగదు మూడు సెల్




ఫోన్లను స్వాధీనం చేసుకొని మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. బాధితుడు తన ప్రాణాలకు తెగించి నిందితుల ముఖచిత్రాలు కనబడేలా ఉన్నటువంటి ఆధారాలను సేకరించి పోలీసులకు అందజేయడం తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈరోజు బాధితున్ని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తన కార్యాలయానికి ఆహ్వానించి మావల సీఐ కర్ర స్వామి తో కలిసి బాధితులైనటువంటి వికాస్ మోజేను శాలువాతో సత్కరించి తన వీరోచిత, సాహసోపేతంగా తెగించి వెంబడించి దొంగలు భయపెట్టిన భయపడకుండా ఆధారాలను సేకరించినందుకు అభినందించడం జరిగింది. నిందితులపై మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమండు కు తరలించడం జరిగింది.

## విద్యార్థిని అశ్రుతను సన్మానిస్తున్న గ్రామస్తులు

## నీట్ లో ఎంబిబిఎస్ సీటు

## సాధించిన విద్యార్థినికి సన్మానం

జన్నారం, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ : జన్నారం మండలం రోటి గూడ గ్రామానికి చెందిన పులి శెట్టి నాగేష్ – భాగ్యలక్ష్మి దంపతుల కూతురు ఇటీవల వెలువడిగా నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించిన పులిశెట్టి అశ్రుత ను సోమవారం గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన అశ్రుత పట్టుదలతో చదివి ఏకంగా ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణం అన్నారు. సన్మానించిన వారిలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## .... జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన రహదారులు, కల్వర్టులు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాల నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాలలలో చేపడుతున్న అభివృద్ధి పనులు, త్రాగునీరు, బాలికల మూత్రశాలల నిర్మాణాలు, ప్రహరీ గోడలు, అదనపు గదుల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయం తో పనులు పూర్తి చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులు, కల్వర్టుల మరమ్మతులకు నివేదిక అందించాలని, జిల్లాలో అభివృద్ధి పనులలో స్థల సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత తహసిల్దారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున పనులను కొనసాగించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో మంజూరైన వంటశాల, బాలికల మూత్రశాలల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం సేకరణకు

## అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫస్ రవీంద్ర

**మంచిర్యాల,అక్టోబర్ 13,సూర్య మేజర్ న్యూస్ :**



2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫస్ రవీంద్ర అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, సహకార, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం కొనుగోలు, రవాణా, చెల్లింపు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో రైతుల నుండి ధాన్యం సేకరించి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సేకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య మాట్లాడుతూ వరి ధాన్యం సేకరణ ప్రక్రియ జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## .... జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్:**

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో నిరుపేదలకు ఇండ్ల మంజూరు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి



చేసిన వారి ఖాతాలలో నిధులు విడతల వారీగా జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇండ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని, మండల కేంద్రాలలో ఆదర్శ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2 వేల 167 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ఇండ్లను డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఇండ్ల నిర్మాణం పనులను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాల

# విద్యార్థుల క్షేత్ర పర్యటన

**భైంసా టౌన్,అక్టోబర్ 13,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్రవాటిక పులేనగర్ పాఠశాల విద్యార్థులు వారి బోధనలో భాగంగా కూరగాయల దుకాణానికి వెళ్లి ఆకుకూరలు,కూరగాయలు మరియు వాటి వల్ల లభించే శక్తి వనరుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు,విద్యార్థులు ఉన్నారు.



# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సి పి ఆర్ పైన సోమవారం అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లాలోని జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటున్న జిల్లా అధికారులు మరియు ప్రజలకు సిపిఆర్ వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ సందర్భంగా సిపిఆర్ ఎలా చేయడము సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి అధికారులకు తెలియజేయడం జరిగినది.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ కోటేశ్వరరావు ,డి సి హెచ్ డాక్టర్ సుధాకర్ నాయక్ ,ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శివ ప్రతాప్ మరియు 108 కోఆర్డినేటర్ సంపత్ ప్రశాంతి ,డిపిఓ నాందేవ్ ,సిహెచ్ ఓ పద్మ ,డి పి హెచ్ ఎన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది మరియు బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు

